www.aksharadarbar.com
గురువారం 30, మే 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :99 | సంపుటి :02 | పేజీలు : 05 | వెల : 05

పీఆర్వోకు ప్రశంస

లోకసభ, ఎమ్మెల్సీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడానికి కృషిచేసిన పోలీసు శాఖలోని అధికారులకు, ఉద్యోగులకు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ప్రశంసాపత్రాలు అందించారు. పోలీస్ శాఖ పీఆర్వోగా పనిచేస్తున్న మోహనకృష్ణకు సర్టిఫికెట్ అందించి సీపీ ప్రత్యేకంగా కొనియాడారు. పీఆర్వోగా తన కర్తవ్యాన్ని నిర్వహించినందుకు సీపీ అభినందించారు.

– అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

అజేయుడు

పేరుకు ఓ అధికారి వెహికల్ డ్రైవర్

ఆఫీసంతా ఇతడి కనుసన్నల్లోనే...

- దర్జాగా కంప్యూటర్ పై కూర్చుని ఫొటోలు, డాక్యుమెంట్ల ప్రింట్లు
- ఆయన సూచనలతోనే రైటర్లు, ఆఫీస్ సిబ్బంది ముందుకు
- అజేయుడి ద్వారా అడ్డూ అదుపు లేకుండా అక్రమాలు
- పుట్టలా పెరిగిపోతున్న అక్రమార్కుల ఆస్తులు
- పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో నెలకొన్న పరిస్థితి ఇది

ఇతగాడి లీలలపై అక్షర దర్బార్ మరిన్ని వరుస కథనాలు రేపటి నుంచి..

02

అతడిది గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఓ విలీన గ్రామం. గతంలో ఈ విలేజ్ హనుమకొండ మండలంలో ఉండేది. జిల్లాల పునర్విభజనతో ఇది వరంగల్ మండల పరిధిలోకి వచ్చింది. ప్రస్తుతం ఇతను పరకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని ఓ అధికారి వెహికల్ డ్రైవర్. పని దినాల్లో ప్రతిరోజు ఉదయం అధికారిని కారులో పరకాలకు తీసుకొస్తాడు. ఆఫీసులో పని ముగిసిన తర్వాత సాయంత్రం అధికారిని తిరిగి ఇంటికి చేరుస్తాడు. ఇందులో ఏముంది అధికారి కారు డ్రైవరే కదా అనుకుంటే తప్పులో కాలేసినట్లే. ఎందుకంటే ఈ డ్రైవర్ కారు మాత్రమే కాదు పరకాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ నే అన్నీ తానై నడిపిస్తున్నాడు అనేది ప్రచారంలో ఉంది. ఈ ఆఫీసులో ఏ పని కావాలన్నా ఇతను ఓకే అంటే సరిపోతుంది. సేల్ డీడ్, గిఫ్ట్ డీడ్, పార్టీషన్ డీడ్, రెక్టిఫికేషన్ డీడ్, జీపీఏ లేదా ఎస్ పీఏ డీడ్ రిజిస్ట్రేషన్ గానీ ఇలా ఏదైనా ఇక్కడ అతడి కనుసన్నల్లోనే జరుగుతోంది. అంతేకాదు ఈ కార్యాలయంలో దర్జాగా ఆఫీస్ పనులు కూడా చేస్తున్నాడు ఈ అజేయుడు. కంప్యూటర్ పై కూర్చుని రిజిస్ట్రేషన్ వ్యక్తుల ఫొటోలు తీయడంతో పాటు డాక్యుమెంట్ ప్రింట్లు కూడా తీసి పెడతాడు. చివరకు ఈ ఆఫీసులోని ప్రభుత్వ సిబ్బంది సైతం ఇక్కడ జరిగే పనులపై అజేయుడితో మాట్లాడాల్సిందే మరి. ఇక డాక్యుమెంట్ రైటర్లు కూడా అధికారి డ్రైవర్ తో చర్చించిన తర్వాతే రిజర్వేషన్ల విషయంలో ముందుకు వెళ్తారు. ఒక్క మాటలో చెప్పాలంటే అజేయుడు ఒప్పుకుంటే ఇక్కడ ప్రభుత్వ నిబంధనలన్నీ బలాదూర్. రెండు మూడేళ్ల నుంచి హనుమకొండ జిల్లా పరకాల లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొనసాగుతున్న పరిస్థితి ఇది. దీంతో ఇక్కడ అక్రమార్కులకు అడ్డూ అదుపు లేకుండా పోతుంది. అజేయుడి ద్వారా అనూహ్య రీతిలో అక్రమ ఆస్తులను కూడబెడుతున్నారు.

–అక్షర దర్బార్, నిఘా విభాగం

తెలంగాణ రాష్ట్ర గీతానికి ప్రభుత్వం ఆమోదం

జూన్ 2న జాతికి అంకితం - సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ రాష్ట్ర గీతానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, జూన్ 2న జయ జయహే తెలంగాణ గేయం జాతికి అంకితం చేస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర గీతంపై సీఎం రేవంత్ రెడ్డి సచివాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు కవి అందెశ్రీ, ఎం.ఎం. కీరవాణి, ప్రొఫెసర్ కోదండరాం, సీపీఎం, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

05

–అక్షర దర్బార్, హైదరాబాద్

గ్రూపు-1 పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

జూన్ 9న నిర్వహించే గ్రూప్ -1 పరీక్ష నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణ పై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

– అక్షర దర్బార్, హనుమకొండ

02

చరిత్రను చెరిపివేయాలని చూస్తున్నారు

మాజీ చీఫ్ విప్ వినయ్ భాస్కర్

02

ఆవిర్భావ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి

బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాఖడే

04